గ్యాంగ్‌లీడర్‌గా
వెలిగిన హీరో
అంతుచిక్కని విధంగ
ఎలా మారిపోయాడు

# మిస్తే అంతే

ఎన్.కె.
నాగేశ్వరరావు
కధ

సాయిబాబు గ్యాంగ్ లీడర్.

డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న అతను తన క్లాసులో వున్న నలభై మందికీ ప్రతినిధిగా అందరి నోళ్లలో మాత్రం ఆలీబాబా అయితే, ఆ నలభై మంది చాలీస్ చోర్!

ఇష్టం లేకపోతే క్లాసులో కూర్చోడు సరికదా, ఎవర్నీ కూర్చోనివ్వడు అతను. లెక్చరర్ క్లాస్‌రూమ్‌లోకి ఎంటరవ్వడానికి నిమిషం ముందే తన గ్యాంగుతో సహా వాకవుట్ చేసి కాలేజీ వెనుక తోటలో తను తోటరాముడై... మిగిలినవాళ్లను అంజిగాళ్లనుచేసి ఆడుకుంటాడు.

ఇంతేనా?... కాలేజీ ప్రారంభానికి ముందు, వదిలిపెట్టేసిన తర్వాత రెండు సమయాల్లోనూ కాలేజీ బయట గేటుదగ్గర విధిగా ప్రతిరోజూ బీటుకానిస్టేబుల్ అవతారం ఎత్తుతాడు సాయిబాబా ఉరఫ్ ఆలీబాబా.

కొత్తగా కళాశాలలో ప్రవేశించే బ్యూటీగాళ్స్ చిరునామాల సేకరణ మాత్రం చాలీస్ చోర్స్‌దే!

ఇదీ... గ్యాంగ్‌లీడర్ సాయిబాబు బ్యాక్‌గ్రవుండ్ కథ.

ఇప్పుడు ఫ్రంటు గ్రవుండుకొస్తే బోల్డంత కథుంది.

★ ★ ★

నంబర్ ఫైవ్ బస్సెక్కాడు ఆలీబాబా. ఎప్పటిలా బస్సులోని విండో ప్రక్క సీటులో కూర్చుని రోడ్డుమీద రివ్వన దూసుకుపోతున్న బస్‌లోంచి రోడ్డుమీద వెళ్తున్న మనుష్యుల్ని పరిశీలిస్తూ చూస్తున్న అతను బస్ టూటౌన్ పోలీస్ స్టేషన్ దాటీ దాటకముందే 'హోల్డాన్' అంటూ గట్టిగా అరిచాడు.

కీచుమని శబ్దం చేస్తూ ఆగింది సిటీబస్. కండక్టర్ గబగబా పరుగెత్తుకొచ్చాడు. ''రెండు




గజాల్లో స్టేజీ పెట్టుకుని మధ్యలో ఈ హోల్డాన్ అంటూ కేకలేంటయ్యా. బాబూ! నీకేవన్నా మెంటలా?''

అతనికి సమాధానం చెప్పలేదు ఆలీబాబా.

బస్‌లోని వారంతా వింతగా చూస్తుండగా, ఏదో పారేసుకున్నదానికోసం వెదుకుతున్నట్టుగా చుట్టూతా కళ్లు అన్నీ తిప్పుతూ బస్ దిగాడు.

''గొప్ప కేసురా బాబూ! రైట్ రైట్'' అన్నాడు

కండక్టర్. అతనికి ఆలీబాబా మనస్థితి అర్థంకాలేదు.

ఆలీబాబా బస్సు దిగిన టూటూన్ పోలీస్ స్టేషన్ ఏరియానుంచి ప్రారంభించి, భానుగుడి, పద్మప్రియ సెంటర్ వరకూ రెండుసార్లు అటూ ఇటూ , ఇటూ అటూ అంతా వెతికాడు.

బస్‌లోంచి చూస్తున్నప్పుడు కనిపించి, ఆ బస్‌లోంచి దిగీ దిగక ముందే అదృశ్యం అయిపోయిందే... ఇట్స్‌గాన్!' ఉస్సురని నిట్టూరుస్తూ టూటౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్‌లోని ఉడిపి హోటల్‌లో కూలబడ్డాడు ఆలీబాబా.

'వారం రోజులనుండి కనిపించినట్టే కనిపించి, వెదకబోతే కనుమాయచేసి తప్పించుకుపోతున్న బంగారులేడి చిరునామా ఎలాగబ్బా తెలిసేది?' ప్రస్తుతం ఆలీబాబా బుర్రలో ఆరుద్రగారి గళ్ల నుడికట్టు సుళ్లు తిరుగుతోంది.

★ ★ ★

క్లాసులో అన్యమనస్కంగానే కూర్చున్నాడు ఆలీబాబా.

అదే క్లాసులో అందరికీ ఆశ్చర్యంగా వుంది.

ఎప్పుడూ స్ప్రింగ్ మింగేసినట్టు కుదురుగా ఉండనివాడు కాస్తా మన్ను తిన్న పాములా మైల్డ్‌గా వుండడం వాళ్లకు అదోలా వుంది.

తమ లీడరు డల్‌కి కారణమేమిటని ప్రయత్నించారంతా. ఫలితంగా వాళ్లకు 'బాసు బాధ ఏమి తిరువమలేశా!' అంటూ నిట్టూర్చడం మిగిలింది తప్ప, ఆలీబాబానుండి సమాధానం రాలేదు.

ఆరోజు ఆలీబాబాబాతోపాటు, అతని నలభైమంది గ్యాంగూ కుదురుగా క్లాసులోనే కూర్చుని కనిపించడం వల్ల కలిగిన ఆనందంతో ఎకౌంట్స్ లెక్చరర్ శివరామకృష్ణయ్య ఇంగ్లీషు పాఠం బోధిస్తే... హిస్టరీ లెక్చరర్ రామభద్రయ్య ఫిజిక్స్ లెక్చరిచ్చి వెళ్లిపోయారు.

ఇదే ఇన్సిడెంట్స్ వేరే క్లాసురూమ్‌లో జరిగుంటే లెక్చరర్లిద్దరూ గవర్నమెంటాసుపత్రికి, స్టూడెంట్లందరూ వైజాగు మెంటాలసుపత్రికి వెళ్లేవారే. యాక్సిడెంటల్‌గా ఆలీబాబా పుణ్యాహాని క్లాసులోని వాళ్లంతా అతనితోపాటే అన్యమనస్కులుగా వుండడంవల్ల లక్కీగా బ్రతికిపోయారు. థాంక్‌గాడ్!

ఆలీబాబా క్లాసులో అందరూ ఉన్నారంటూ స్టాఫ్‌రూంలో దావానలంలా వార్త వ్యాపించడంతో లెసన్ చెప్పడంకోసం ఎకనమిక్స్ లెక్చరర్ మాణిక్యాలరావు టక్‌ను సవరించుకుంటూ హుషారుగా వస్తున్నాడు.

అప్పుడే ఆలీబాబా మెదడ్లో ఫ్లాష్ వెలిగింది.

'రైటో' అనుకుంటూ లేచాడు. తమ గ్యాంగ్ లీడరు ఉన్నట్టుండి రమ్‌తాగిన గుర్రంలా హ్యాపీగా కనిపించడంతో తామూ అదే ఉత్సాహంతో లేచి అంతా అతన్ని అనుసరించి బయటకు నడిచారు. వాళ్లలా బయటకు వెళ్లిపోయిన అర నిమిషానికి వచ్చిన మాణిక్యాల్రావుకు కాళీక్లాసు విస్కీలేని కాళీ గ్లాసులా కనిపించడంతో వెర్రెక్కిపోయింది.

'శివరామకృష్ణయ్య, రామభద్రయ్య ఇద్దరూ కలిసి తనని ఫూల్‌ని చేశారన్నమాట' అనుకున్నాడు.

'అంతే! గోడకుకొట్టిన బంతిలా స్టాఫ్‌రూమ్‌లోకి వచ్చి పడ్డాడు మాణిక్యాలరావ్ లెక్చరర్. ఆ వెంటనే ఆ ఇద్దరిమీద విరుచుకుపడ్డాడు.

ఆ తర్వాత అరగంటో, గంటకోగాని స్టాఫ్‌రూమ్ గొడవ సర్దుబాటుకాలేదు. సర్దుబాటు తర్వాత మాత్రం శివరామకృష్ణయ్య, రామభద్రయ్యలకు షర్టులు చిరిగిపోతే, మాణిక్యాల్రావ్‌కు షర్టూ, ప్యాంటూ చిరిగి,

పీలికలు వ్రేలాడుతున్నాయి.

ఇక్కడ వీళ్ల స్థితికి పరోక్షంగా కారకులైన ఆలీబాబా అతని గ్యాంగు మాత్రం సత్యగారీ టాకీసులో 'ఎ మేన్ విత్ గోల్డెన్ గన్' ఇంగ్లీషు సినిమాని ఎంచక్కా ఎంజాయ్ చేస్తున్నారు.

★ ★ ★

సినిమా అయిపోయిన తర్వాత ఆలీబాబా చైనీస్ రెస్టారెంట్లోకి ప్రవేశించాడు. అతని వెనుకే నలభైమందీ.

రెస్టారెంట్లో సీట్లు అన్నీ వీళ్లతోనే నిండిపోయాయి.

అందరికీ తనే హుషారుగా ఏవేవో వెరైటీ ఐటెమ్స్ మెనూ కార్డులో చూసి ఆర్డర్ చేశాడు ఆలీబాబా!

''గురుడేంటీ ఈ రోజు వింతగా కనిపిస్తున్నాడు'' నలభై మందిలో ఒకడు రెండోవాడితో నెమ్మదిగా గొణిగాడు.

ఇదే విధంగా మిగిలిన వాళ్లూ ఆలీబాబా వింతప్రవర్తన గురించి గొణుక్కున్నారు.

''ఏమో! నాకేటి తెల్సు... వాడ్నే అడిగితే పోలా?'' సమాధానం ఇచ్చుకున్న వెంటనే ఆ పనిని వర్క్అవుట్ చేశారు.

''చెప్తా... చెప్తా... వెయిట్... వెయిట్...'' అన్నాడు హోటల్ వెయిటర్ తెచ్చిన ఐటమ్స్ మీదకు దండయాత్రకు ఉపక్రమిస్తూ ఆలీబాబా.

మిగిలిన వాళ్లూ అదే పనిలో పడ్డారు. అరగంటకు ఆలీబాబాతో సహా అంతా తృప్తిగా త్రేన్చి బిల్ చెల్లించి బయట పడ్డారు.

అప్పుడు చెప్పాడు ఆలీబాబా.

బంగారు వేడీ గురించి అంతా పూసగుచ్చేసి వివరించాడు. ఆమె నామంగానీ, చిరునామాగానీ చిక్కక తను పడుతున్న పాట్లు గురించి... క్లాసులో అదే ఆలోచనతో అన్యమనస్కంగా ఉన్న వైనం గురించి... అతను చెబుతుంటే ఆశక్తిగా విన్నారు నలభై మందీ.

''ఓస్ ఇంతేకదా! డోంట్ వర్రీ మైడియర్ బాసూ! రేపీ వేళకి నీకు ఆ లేడీ నామ్ అండ్ చిరునామా రెండూ సంపాదించి చెప్పే పూచీ మాది''

అందరూ ముక్తకంఠంతో అతనికి వాగ్దానం చేశారు.

థాంక్యూరా! మీరాపని చేస్తే మీ మేలు

## ముందడుగు



''మీ మాస్టారు నీ గురించి చాలా పొగిడారు. నువ్వు తెలివైనవాడివని. అందరికంటే ముందుంటావని అన్నారు. మరి నువ్వు ఫెయిలయ్యావేం?''

''నిజమే డాడీ. వారు పొగిడింది నేను పాల్గొనే పరుగు పందెం గురించి!''

- సిరిసిల్లా రశీద్ శిక్షక్ (దోస్కల్)

మరోసారి సిన్మా చూపించి, చైనీస్ రెస్టారెంట్లోకి తీసుకెళ్ళి తీర్చుకుంటాను'' అన్నాడు ఆనందప్రపుల్లిత నేత్రాలతో ఆలీబాబా.

''ఆల్‌రైట్! అలాగే కానీయ్... మరి మేము ఇప్పట్నుంచే రంగంలోకి దూకేస్తున్నాం. రేపు క్లాసులో కాదు. మళ్ళీ ఇదే సమయానికి ఇదే అలవరసల మీద ఇక్కడే కలుసుకుందాం. అందాకా సెలవ్'' శ్రీలంక రేడియో అనౌన్సర్‌లా చెప్పి అంతా వెళ్ళిపోయారు.

ఆలీబాబా ఒక్కడే మిగిలిపోయాడు రోడ్డుమీద.

అప్పుడే అతని ముందు మంత్రించినట్టు వచ్చి ఆగింది ఐదో నంబర్ సిటీబస్. అలవాటుగా ఎక్కి కిటికీ ప్రక్క సీటులో కూలబడ్డాడు. బస్ వేగంతో కదుల్తోంది. అతని కళ్ళు రోడ్డుమీద కదిలే మనుషుల్ని వెదుకుతున్నాయి.

సరిగ్గా చాణక్య-చంద్రగుప్త జంటథియేటర్ల సెంటర్‌వద్ద బస్ 'కీచు'మంటూ ఆగింది.

అంతకుముందే ఆలీబాబా 'హోల్డాన్' అని అరిచినందుకు బస్సలా ఆగిపోవడంతో కండక్టర్ పరుగెత్తుకు వచ్చాడు. కానీ అప్పటికే ఆలీబాబా రోడ్డుమీద వెదుక్కుంటూ బస్సుదిగి వెళ్ళిపోయాడు.

★ ★ ★

'గాయిబ్...' అనుకున్నాడు సాయిబాబు. సారీ ఆలీబాబా!

'మళ్ళీ కనిపించినట్టే కనిపించి కనుమాయ చేసిందే! అబ్బా! ఇలాంటి అందమైన అమ్మాయిని తన జన్మలో చూసెరుగడు. ఎంత బాగుందని?! స్టెఫీగ్రాఫ్‌వంటి రంగు... సబాటినీ గ్లామర్... మోనికా సెలస్ చురుకుదనం... అన్నీ బాగానే వున్నాయి. కానీ మరీ పి.టి. ఉషలా జింకపిల్లలా పరుగెత్తినట్లు కనిపించినంతనే మళ్ళీ కళ్ళకు కనబడకుండా పోవడమే అంతుపట్టడంలేదు''

ఇంటికెళ్ళాక బెడ్‌మీద పడుకున్నాడన్నమాటేగానీ ఆలీబాబాకు కంటిమీద కునుకు పడితే ఒట్టు.

తెల్లవారిన తర్వాత మళ్ళీ సాయంత్రం అయిన వేళకి గ్యాంగు తెబోయే సమాచారం మీదే వుంది అతని దృష్టంతా. ఆలోచనలన్నీ ఆ విషయంమీదే సాగుతున్నాయి. అలా నిద్రలేక... నిద్రరాక బెడ్‌మీద దొర్లి దొర్లి ఎప్పుడో అర్ధరాత్రో అపరాత్రో కలతనిద్రపోయాడు ఆలీబాబా.

ఆ కలత నిద్రలో -

''మైడియర్ బాస్! ఆ బంగారు లేడి ఎవరో తెలిసిపోయింది. పేరు సుస్మితట! అంటే మన మిస్ యూనివర్సల్ పేరు. చాలా బాగుందికదూ! వాళ్ల నాన్నగారు ఎ.ఎస్పీ రమాకాంతరావుగారు. ఈ అమ్మాయి విమెన్స్ కాలేజీలో బిఎస్సీ చేస్తున్నదట...'' చెప్తున్నారు నలభైమందీ ఒకే గొంతుతో.

''సుస్మితా....'' తన్మయత్వంతో ఉచ్చరించాడు ఆ పేరుని ఆలీబాబా.

''ఫర్ యువర్ ఇన్‌ఫర్‌మేషన్... ఆ అమ్మాయి చాలా స్ట్రిక్ట్... లవ్ అన్నా, అబ్బాయిలన్నా అస్సలు పడదట. మొన్నెవడో... ఏదో కామెంట్ చేశాడని వాళ్ళ నాన్నతో చెప్పి, గాలి పనిష్మెంట్ ఇప్పించిందట. అంతెందుకు ఒకసారి సిటీబస్‌లో ఒకడు తనని రాసుకుంటూ వెళ్ళాడన్న కోపంతో లాగిపెట్టి లెంపకాయ కొట్టిందట... జాగ్రత్త బాస్! బంగారు లేడి బయటకు స్వీటేకానీ, లోపల చాలా ర్యాష్‌లా వుంది...''

''ఆడపిల్ల అన్నాక ఆమాత్రం టెంపరు వుండాల్రా... అందులోనూ సుస్మితలాంటి వరల్డ్ బ్యూటీకి ఆ హార్డ్‌నెస్ లేకపోతే బయట నెగ్గుకురావడం కష్టం. మీరు తెచ్చిన సమాచారం

ర్వాత ఆమంటే నాకు ఎపరీతమైన లైకింగ్ డుతోంది. ప్రేమిస్తే అలాంటి లేడీనే ంచాలి. అలా కాకపోతే, వేరొకర్ని ప్రేమించడం దా... అసలు జీవించడమే వేస్ట్...'' స్థిరంగా ప ఆలీబాబా!

ఓకే బాస్! నీ ఇష్టం... మరి మా పార్టీ...''

ష్యూర్...పదండి''

అందరూ ముందు అనుకున్నట్టుగానే సిన్మా సి, చైనీస్ రెస్టారెంట్లో భోజనం కానిచ్చేసిన ్రత ఎవరికి వారు ఆలీబాబాను వదిలేసి ళ్ళకు వాళ్లు వెళ్లిపోయారు.

ప్పటిలా ఐదో నంబర్ సిటీ బస్సెక్కిన బాబా ఈసారి సూపర్ బజార్ సెంటర్‌లో ల్డాన్' అని గట్టిగా అరిచి, కీచుమంటూ ానికి అలవాటు పడిపోయిన బస్సులోంచి క్టర్ పరుగెత్తుకు రాకముందే దిగిపోయాడు.

'ఈసారి సుస్మిత తనను తప్పించుకుపోదు' దిగుతూ అనుకున్నాడు.

''సుస్మితగారూ! ప్లీజ్... వన్ మినిట్ డి... మిమ్మల్నే'' పరుగెడుతూ, పిలుస్తూ ముపడుతున్నాడు ఆలీబాబా.

రోడ్డుమీద నడుస్తున్నవాళ్లు అతనివంక వింతగా చూసి వెళ్లిపోతున్నారు.


పట్టువదలని విక్రమార్కుడి కజిన్ బ్రదర్లా ఆలీబాబా మళ్లీ ''సుస్మితగారూ! ప్లీజ్ వన్ మినిట్! ఆగండి... మిమ్మల్నే...'' అంటూ ప్రాధేయపడుతూ పరుగెడుతున్నాడు.

ముందు వెళ్తున్న వ్యక్తి సడన్‌గా ఆగింది. వెంటనే వెనక్కి తిరిగింది. బస్సులోంచి చూసినప్పటి మనిషి కాదు ఆమె. అయితే సుస్మిత ఏమైనట్టు?! పోయిందే అనుకున్నాడు ఆలీబాబా!

''ఏయ్ మిస్టర్! ప్రతిరోజూ సడన్‌గా సిటీబస్సుని ఆపేసి, క్రిందికి దిగిపోయి... కంటికి కనిపించిన ప్రతి అమ్మాయినీ వేధిస్తున్న రౌడీ రాస్కెల్‌వి నువ్వేనన్నమాట. నీ గురించే మా పోలీస్ డిపార్ట్‌మెంట్ గాలిస్తోంది. ఔనూ! సుస్మితా అంటున్నావేమిటి? మా ఎస్పీగారమ్మాయిమీద పడిందా నీ కన్ను. అయితే నువ్వు బయట తిరిగితే ప్రమాదమే. నడు పోలీస్‌స్టేషన్‌కి!...'' మఫ్టీలో వున్న ఆ లేడీ కానిస్టేబుల్ హూంకరించడంతో కుదేలయిపోయాడు ఆలీబాబా.

క్షణాల్లో వాళ్లముందు ఆగిన పోలీసు జీపు,

## కపిల్ ది గ్రేట్



అజారుద్దీన్‌ను ఏడాదిపాటు ఇండియన్ కెప్టెన్‌గా చేసి... భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు తన ప్రత్యేకతను చాటుకుంది. అయితే అంతకుముందు టెండూల్కర్‌ను కెప్టెన్ చేస్తారన్న పుకారు గురించి మాట్లాడుతూ కపిల్‌దేవ్ ఏమన్నాడో తెల్సా? అజర్‌లాంటి సీనియర్‌ను టెండూల్కర్ కింద ఆడమంటే ఏమిటోగా వుంటుంది! అందరూ కపిల్‌లా ఎవరికింద పడ్తే వారికింద ఆడడానికి సిద్ధపడరు'' అంటూ తన గొప్పతనాన్ని చాటుకున్నాడు కపిల్‌దేవ్! నిజమేనంటారా మరి!

- జూపిటర్

వాళ్లను ఎక్కించుకుని పోలీసు స్టేషన్‌వైపు సాగిపోయింది.

అక్కడ - పోలీస్ స్టేషన్‌లోని ప్రత్యేక ఇంటరాగేషన్ గదిలో ఆలీబాబా వంటిమీద లాఠీలు విరిగిపోయాయి. ఆ దెబ్బలకు ఆలీబాబా అరచిన అరుపులకు ఆ గది పైకప్పు ఎగిరిపోయేదేమోకానీ, సౌండ్ ప్రూఫ్ గది కావడంవల్లనేమో అలా జరగలేదు

కానీ ఆ కలలోంచి బయటపడిన ఆలీబాబా దిగ్గున మంచంమీంచి లేచి కూర్చున్నాడు. భయంతో అతని శరీరం వణికిపోతూ చెమటలు పట్టి వుంది. కలే ఇంత భయంకరంగా వుందంటే వాస్తవంలో అలా జరిగితే ఇంకేమన్నా వుందా?! అయినా నా ముఖానికి ప్రేమేమిటి? రోజూ రోడ్డుమీద వందలు, వేలమంది వెళ్తుంటారు. అలా వెళ్లేవాళ్లలో ఎవర్నిబడితే వాళ్లను ప్రేమించేయడమేనా? వాళ్లకోసం వెర్రిబాగులవాడిలా వెతుకులాడ్డమేనా?'

ఆలీబాబాలో అంతర్మథనం ప్రారంభ
తెల్లతెల్లగా తెల్లవారింది. ఆ తర్వాత పెయుం
అయింది.

అనుకున్న ప్రకారం బంగారులేడి వివ
సేకరించిన నలభైమందీ ఆలీబాబా క
వెదుకుతున్నారు.

ఆలీబాబా మాత్రం ఇంట్లో బెడ్
జ్వరంతో మూల్గుతున్నాడు.

ప్రేమిస్తే అంతేనని... ప్రేమ వికు
చింతేనని... అతనికిప్పుడిప్పుడే తెలుస్తోంది.

ఇప్పుడు బుద్ధిగా కాలేజీకెళ్లి క్లాసులో వొ
కూర్చుంటున్నాడు. ఇంటికెళ్తూ ఐదో నెం
సిటీబస్సెక్కినా మధ్యలో హోల్డాన్
అరవడంలేదు. తన స్టేజీ వచ్చాకే దిగుతున్నాడు

ఆలీబాబా ఎందుకిలా మారిపోయా
ఎవ్వరికీ అంతుపట్టడంలేదు. చివ
అతనిక్కూడా!

